

పడుచువాళ్ళకి ప్రణయ ఘట్టాల్లో శ్రమపడి నటించవలసిన పని వుండదు. ఎటు వంగినా ఎలా ఒరిగినా స్వారస్యం పుట్టిపడుతూనే వుంటుంది ఆ ప్రణయంలో. చంద్రకళది కొత్త యౌవనం, తాకితేచాలు కట్టలు త్రెంచుకుని ప్రవహించే పడుచు రక్తం. హరనాథ్ కూడా మంచి వూపులో వున్నాడు. యీ స్టిల్ ''ప్రతీకారం'' చిత్రంలోది. ఇంత అందాన్ని సృష్టిస్తారు యీ యిద్దరూ అందులో. త్వరలోనే రానున్న పసందైన యువ సమ్మేళనం యీ చిత్రం.

ఎన్.టి.ఆర్.

చిత్రాలు

నాకొద్దు

ఆఖరి పేజీలో కృష్ణకుమారి.

ఏమిటీ వింత!

కృష్ణకుమారి పొగలూ సెగలూ కక్కుతోంది. అవమానభారంతో కూడిన ఆవేశం ఆక్రోశం కొంతకాకపోతే కొంతైనా సత్యాన్ని చూపిస్తున్నాయి. సత్యాసత్యాలను నిర్ణయించేది మనంకాకపోయినా బాధపడేవాళ్ళనీ చూసినప్పుడు సానుభూతి రగలడం సహజం. ఆ మాటల్లోని వేడిని చల్లార్చి భావాల్ని పదిలంగా పొదుగుతూ సహకరించడంలో ''ఆఖరు పేజీ'' చప్పగా వుండవచ్చు కొందరికి. భావాలూ భాషా కాకుండా కుతకుతలాడే హృదయాన్ని తీసుకోవాలిక్కడ పాఠకులు. ఆ భావాల్నీ బాధనూ హృదయాన్నీ కాదనే వారెవరైనా వుంటే వాటినికూడా కదిలించి పలికించ గలదు వచ్చే పంచిక కాగడా. బాధ్యతగల పరిశ్రమలోని ఏ ఒకరి అభిప్రాయాల ప్రకటనకూ యేనాడూ వెనకాడదు కాగడా - వెనుకాడలేదు, అదే దాని ప్రత్యేకత.

పోతే కృష్ణకుమారి స్వయంగా తనబాధాతప్తహృదయాన్ని కాగడాకు అందించే వరకూ అందిన కొన్ని కొన్ని అసమగ్రమైన వార్తల్ని యీ సంచిక మధ్యపేజీలల్లో ప్రచురించడం జరిగింది. ఆ సమాచారం కూడా సంగతి సందర్భాలు వూహించుకుని 'జడ్జి చేసుకుందుకు పాఠకులకు ఉపకరిస్తుంది.

దేశం మొత్తంమీద యింతవరకూ యేతారా తాను ఫలానా నటుడితో నటించను అని చెప్పిందిలేదు. నిర్మాతల అడ్వాన్సులు తిప్పియిచ్చేసి - ''యిదీ నా సంగతి'' అని చెప్పిందీలేదు. ఆ విధంగా కూడా ఆమె ఆత్మక్షోభనూ పౌరుషాన్నీ గమనించవచ్చు!

తగినంత 'రీజను' లేనిదే చిత్రాల్నీ భవిష్యత్తునూ పోగొట్టుకుందుకు సిద్ధమౌతారా ఎవరైనా!—యిదే పెద్దప్రశ్న!! చదవండి యీ సంచిక. —ఎడిటర్.

స్పెషల్ న్యూస్

(ఆచూకీ తెలియని మా ప్రత్యేక విలేఖరి)

కాంగ్రెస్ రివల్యూషనరీ పార్టీ సభ్యురాలూ ఆంధ్ర ముఖ్యమంత్రి సతీమణి అయిన శ్రీ కాసు రాఘవమ్మ పార్లమెంటులో నేడు ప్రతిపాదించిన 'సత్వర విడాకుల చట్టం' బిల్లుమీద చర్చ ప్రారంభమైంది. వెంటనే విడిపోవాలనుకునే లక్షలాది సభ్య సజ్జన అమాయక జనానీకానికి ప్రస్తుతం అమలులోవున్న "విడాకుల చట్టం" అంతగా ఉపకరించడం లేదనీ కనుక యీ "సత్వర విడాకుల చట్టం బిల్లు"ను ప్రజాక్షేమందృష్ట్యా తాను అర్జంటుగా ప్రతిపాదించవలసివచ్చిందనీ పార్లమెంటు వెంటనే యీ బిల్లును ఆమోదించి చట్టం చేస్తేతప్ప దేశం ప్రస్తుతం సాగుతున్న ప్రమాద పరిస్థితుల్లోంచి కోలుకుని తేరుకోలేదనీ శ్రీ రాఘవమ్మ డిబేట్‌లో నొక్కి వక్కాణించారు. విడిపోదల్చిన భార్యకుగాని భర్తకుగాని వెంటనే విడిపోవడానికేకాకుండా-వెంటవెంటనే వేరే పెళ్ళిళ్ళు చేసుకోగల అధికారాన్నికూడా యీ బిల్లులో చేర్చి చట్టం చేస్తే బాగుంటుందని పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జగ్గయ్య ప్రతిపాదనను బలపర్చారు. తనకు అత్యంత సన్నిహితమైన సినిమా పరిశ్రమలో ఎంతమంది విడిపోదల్చిన భార్యాభర్తలు యింకా విడిపోలేక ప్రస్తుతం అమలులో వున్న చట్టాన్ని గురించి ఏవగించుకుంటూ బ్రతుకుతున్నదీ సోదాహరణంగా వివరించారాయన. విడిపోదల్చిన భార్యాభర్తల్ని వెంటవెంటనే విడిపోకుండా ప్రస్తుత చట్టం నిరోధిస్తోందనీ. యిదే దుర్గతి యింకా కొంతకాలం కొనసాగితే అతిత్వరలోనే మనదేశం ఏ చైనావాళ్ళ చేతుల్లోనో సరిహద్దు శత్రువులు పాకిస్తాన్ చేతుల్లోనో పడిపోగల ప్రమాదం గోచరిస్తోందనీ ప్రస్తుతం జరిగిన అయూబ్‌ఖాన్ రాజీనామా వెనుక యిలాటి మనదేశ పరిస్థితులు యెంతో కారణమైవున్నాయనీ హెచ్చరించారు ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీనాధ్‌పాయ్ తన సహజసిద్ధమైన వాగ్ధారణితో సభను దిగ్భ్రాంతిపరుస్తూ.

ప్రస్తుత ప్రభుత్వంమీద దేశం ఎంత వ్యతిరేకతతో వుందో చెప్పాలంటే అందుకు మద్రాసులోని సినిమానటులూ నటీమణులూ ప్రస్తుతం వున్న విడాకుల చట్టాన్ని గౌరవించకుండా స్వయంరాజాగా విడిపోతూ వివాహాలు చేసుకుంటుండడమే ప్రబల నిదర్శనం అన్నారు. ప్రజల్లో పెంపొందుతున్న యీ విపరీత పరిణామంవెనుక చైనాకుట్ర ఎంతైనా వుంది అన్న ఆధారాలు తనవద్ద పుష్కలంగావున్నాయనీ అవసరమైనప్పుడు వాటని స్పీకర్ టేబిల్‌మీద వుంచగలననీ హెచ్చరించారు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ చంద్రశేఖరం.

ప్రభుత్వం ప్రజల అభ్యుదయాన్నీ ఆనందాన్నీ సాధించాలి. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ఉదాసీనంగా నడిచే ఏ ప్రభుత్వాన్ని సహించరు ప్రజలు. తక్షణం శ్రీ రాఘవమ్మ ప్రతిపాదించిన బిల్లును ఆమోదించి అమలుపరిస్తేతప్ప వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నిలబడదు. విడిపోదల్చిన లక్షలాది కోట్లాది భార్యాభర్తల్ని తక్షణం విడిపోయే అవకాశాన్ని ప్రభుత్వం యీ బిల్లుతో కల్పిస్తేతప్ప దేశభద్రత నిలబడదు. అది ప్రభుత్వ కనీస తక్షణకర్తవ్యం-లేనినాడు అతి త్వరలోనే ప్రజలు ఉత్రిక్తులై మళ్ళీ రైళ్ళు తగులబెట్టడం బస్సులు తగులబెట్టడం ఒకరిమీద ఒకరు పెట్రోలు పోసుకుని అగ్గిపుల్లలు గీసుకోవడంవంటి భీభత్సాలు చెలరేగి తీరతాయి. ఆనాడు విచారించి లాభం లేదు. తెలంగాణా ఉద్యమంలోనే ప్రభుత్వం నిర్వీర్యమైపోయిన యీ తరుణంలో ప్రజాభీష్టానికి చెందిన యీ కొత్త ప్రమాదం నివారించడానికి ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి అని బల్లమీద విలబడి ఆవేశంగా గావుకేకలు పెట్టారు సోషలిష్టు నాయకులు శ్రీ మధులిమాయె.

ప్రతిపాదనమీద డిబేట్‌లో తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ "సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాము. యీ సమస్యమీద ప్రభుత్వంకూడా సానుభూతితోనే వుంది. వెంటనే విడాకుల చట్టాన్ని నిర్వచించుకుని మన ప్రజల అభ్యున్నతిని మనం సాధించుకుందాం. అయితే యీ సందర్భంగా భార్యాభర్తలమధ్యచేరి దేశక్షేమానికి భిన్నంగా పాకిస్తాన్ చైనాల కుట్రలకు అవకాశాలిచ్చే ఏ శక్తుల్నీ పార్టీల్నీకూడా ప్రభుత్వం క్షమించదు. సహించదు" అన్నారు.

డిబేట్‌కు సమాధానం చెబుతూ ప్రధానమంత్రిణి శ్రీమతి యిందిరాగాంధీ "విడిపోదల్చిన భార్యాభర్తలు ఆ ఆలోచన వచ్చిన తక్షణం విడిపోయి-వెంటనే యెవరు యెవరైనా పెళ్ళిళ్ళు చేసుకోగల స్వాతంత్రం ప్రజలకుండడం తనకూ అభిమతమే నన్నారు. అయితే వ్యక్తిగతంగా తనకా అవకాశం లేనందుకు విచారిస్తున్నానంటూ ఆమె కళ్ళనీరు తుడుచుకోవడంతో పలువురు సభ్యులు దగ్గరకు పరుగెత్తుకెళ్ళి ఓదార్చారు. స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి కలిగించుకుంటూ "యిది చాలా విచారకర విషయం" అన్నారు. ప్రజాసోషలిష్టు ప్రతినిధి శ్రీ నాథ్‌పాయి ఉద్రేకంగా మాట్లాడుతూ సత్వరం విడాకులు తీసుకోగల అవకాశం శ్రీమతి యిందిరాగాంధీకి లేకుండాచేసి దివంగతుడైన ఫిరోజ్‌గాంధీని తీవ్రంగా నిరసించారు. కాని "శ్రీమతి గాంధీ వెంటనే ఒక వివాహం చేసుకుని - తర్వాత తనకు తోచిన వెంటనే డైవర్సు యిచ్చేసి ప్రస్తుతం చేయబడుతున్న చట్టాన్ని గౌరవించి అవకాశం" పొందగల పరిస్థితినికూడా సూచించారు సభ్యుల హర్షధ్వానాలమధ్య.

ప్రస్తుత చట్టం చట్టంగా వుండగానే కొంతమంది సినిమా నటీనటులు భర్తల కన్‌సెంటుతోనూ భార్యల కన్‌సెంటుతోనూ చట్టాన్ని సంప్రదించకుండా స్వతంత్రించి వేరేపెళ్ళిళ్ళు చేసేసుకున్న సమాచారాన్ని ఉటంకిస్తూ శ్రీ జగ్గయ్య "అంతకంటె వారికి వేరే గత్యంతరం లేదు" అన్నారు. "ప్రపంచం పురోగమిస్తోంది మనం వెనుకబడివున్నాము. అమెరికాలోని ప్రజలు జీవితం మొత్తం మీద ఒక్కొక్కరు యాభైసార్లు విడాకులు తీసుకుని 60 సార్లు పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. ఏమిటీదుస్థితి మనకు?" అన్నారు. శ్రీమతి కాసు రాఘవమ్మ తన చివరిమాటల్లో ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ "యింతవరకూ చట్టం అనుమతి లేకుండా అవిధంగా పెళ్ళిళ్ళు చేసేసుకున్ననటీనటుల మీద ఎవరు ఎప్పుడు యే చర్య తీసుకున్నా ప్రజలు సహించరు. నటీనటులు ప్రజల ఆరాధ్య దైవాలు. వారి దైవాల్ని శిక్షించడం-పరిశీలనలుసాగించడం ప్రభుత్వానికి తగని పని. కనుక అలాటివారిమీద ప్రభుత్వం ఏ కేసులూ ఏనాడూ పెట్టరాదు అనికూడా బిల్లులో సవరణ ప్రతిపాదిస్తున్నానుఅన్నారు అనేకమంది హర్షధ్వానాల మధ్య.

శ్రీమతి రాఘవమ్మ ప్రతిపాదించిన "సత్వరవిడాకుల చట్టం బిల్లు"ను ఆమోదిస్తూ ఆరోగ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ "యీ బిల్లు మేరకు వెంటవెంటనే విడాకులు తీసుకుని దేశాభ్యున్నతికి తోడ్పడగల ప్రతి కొత్తదంపతులకూ ప్రభుత్వం తరపున తాను ఒక ట్రాన్సిష్టర్ రేడియోనూ తగిన నగదునూ బహూకరించడానికి యోచిస్తున్నాను అనడంతో "హియర్ హియర్" అంటూ బల్లలు బ్రద్దలుకొట్టారు అనందంతో సభ్యులు.

ప్రస్తుతం వున్న చట్టంతో ఏ సంబంధమూ లేకుండా యిదివరకే చట్టాన్ని త్రోసిరాజని వివాహం చేసుకున్న జెమినీ గణేశన్‌కూ సావిత్రికి, కృష్ణకూ విజయనిర్మలకూ తక్షణం తన బహుమానాలు చేరేలా చర్యలు తీసుకొంటాను అన్నారు శ్రీ చంద్రశేఖర్.

పద్మశ్రీ రామారావుకూడా వెంటనే వేరే పెళ్ళి చేసుకోగల పరిస్థితుల్ని తానుకూడా సానుభూతితో సృష్టించాననీ అయితే కొన్ని విచిత్రకారణాలవల్ల అది యింతవరకూ జరగలేదనీ అయినా బహూకరణలు పంపవలసిన లిష్టులో ఆయన్నుకూడా చేర్చుకుని గౌరవించడం ప్రభుత్వ విధి అనీ శ్రీమతి కాసు రాఘవమ్మ సూచించారు.

బిల్లు సెలక్టు కమిటీకి పంపబడింది. *



విశాలమైన అందాల్ని విప్పి పరిచింది సుందర ప్రకృతిలా। విందైన విగ్రహం పసందైన పడుచుదనాలూ - ఎదురుచూస్తున్నది ఎవరికోసమో "భలే అబ్బాయిలు" చూస్తే తెలుస్తుంది।— కె. ఆర్. విజయ

అభి నందనలు శంసనలు

శ్రీ నాగేశ్వర్రావుగార్కి (హైద్రాబాద్)

శ్రీ రామారావుగార్కి (మద్రాసు)

మహాశయులారా! నమస్కారం! యీనాడు మీ అభిమానసంఘాలుగా వున్న ఆంధ్రులు అవివేకంలో అజ్ఞానంలో అంధులై క్రమక్రమంగా అధఃపాతాళానికి దిగజారిపోతున్నారనుట అతిశయోక్తి కాదు. ఏ గోడలమీద జూసినా ఏ వాల్ పోస్టర్లమీద చూసినా మిమ్మల్ని గురించిన బూతుమాటలే! ఏ వాల్‌పోస్టరుమీద చూసినా అసహ్యకరపరిణామాలే!

ఒక పార్టీవారు యింకొక పార్టీవారు వాదులాడుకోవడం, తర్వాత కొట్టుకోవడాలూ. కళ్ళారా చూస్తూన్న విషయాలు. మీగురించి ఎంతోమంది అనేకవిధాల నష్టపోతున్నారు. కష్టపడుతున్నారు. వీటన్నిటికి కారణం ఏమిటి? — కేవలం మీరే కారణం?

మహాత్ములారా! మీరు లక్షలార్జించారు. మీడబ్బు పదితరాలకు సరిపోతుంది. ఆశకు అంతులేదా! మీకారణంగా అమాయకులైన ప్రజలు యిలా అజ్ఞానంలోపడి కొట్టుకుచచ్చే పరిస్థితుల్ని యెందుకు.కల్పిస్తున్నారు చెరోచోటా కూర్చొని!

పద్మశ్రీ బిరుదులు పొందారు. లెక్కలేనన్ని సన్మానాలు జరిగాయి. ఓహో! అని అన్నారు ప్రజలు! ఈ 20 సంవత్సరాలూ కళకెంతో సేవజేశారు, ఇంక చాలు - యికనైనా విరమించి విశ్రాంతి తీసుకోండి దేశక్షేమందృష్ట్యా - దేశభక్తులైతే, అంతేగాని అమాయక పసిహృదయాల్ని రెచ్చగొట్టి తమాషా చూడకండి! మీరు విరమిస్తే పరిశ్రమ ఆగిపోదు. మీలాగే పైకొస్తారు యింకా వున్నవాళ్ళు. ప్రజలు ప్రశాంతిగా వుంటారు. మామాట వినండి.

ఇట్లు - మిస్టర్ ఎక్స్ బృందము,
(కడప).

పి. రామాంజనేయరెడ్డి.
పి. బాలిరెడ్డి
పి. పార్థసారథిరెడ్డి
పి. చెన్నారెడ్డి
కె. హరనాథరెడ్డి
కె. చంద్రశేఖరరెడ్డి
కె. చక్రపాణిరెడ్డి
కె. సుబ్బారాయుడు
బి. వి. సుబ్బారెడ్డి
టి. వి. భాస్కర్
గోవిందరెడ్డి
ఎస్. నజీర్‌అహ్మద్
యం. యోగానందరెడ్డి
యం. వేదమూర్తిరెడ్డి
బి. లోకనాథరెడ్డి
కె. రామసిద్ధారెడ్డి
యల్. వేమారెడ్డి
పి. చిన్నపరెడ్డి
యం. రామకృష్ణారెడ్డి
పి. రామకృష్ణారెడ్డి
బి. రామసుబ్బారెడ్డి
బి. నాగిరెడ్డి
కె. పి. హుస్సేన్‌ఖాన్
కె. రంగస్వామి
కె. సుహమ్మద్‌హుస్సేన్
రసూల్‌సాహెబ్
అక్బర్‌సాహెబ్
యం. వి. రావు
మాబుబాషా
పి. కృష్ణారెడ్డి
యం. వెంకటనరసయ్య

శ్రీమతి భానుమతిగార్కి,

భరణీగార్డెన్స్, మద్రాసు-26.

ఏమండీ! రెండేళ్ళకోచిత్రం తీసి అందులోనే కనిపిస్తుంటే ఎలా? అన్నాళ్ళు మిమ్మల్ని చూడకుండా వుండాలంటే బలే బాధగా వుంటోంది. మిమ్మల్ని చూడాలంటే పాతపిక్చర్లు చూస్తుండడమేనా యింక మాకు గతి! అంత ప్రతిభావంతురాలవు - ఏం జరిగిందమ్మా యింతవెనకబడ్డానికి! పరిశ్రమ పొరబాటే అనుకోవచ్చుగాని అందులో మీలోపం కూడా ఎంతోకొంత వుండకపోతుందా? మా కోసం పరిశ్రమతో కొంచెం ఎడ్జస్టు చేసుకోవాలి. మీరు ఔనంటే ఏ నిర్మాతైనా మిమ్మల్ని కాదనుకోగలడా? కనుక అందుకు కొంచెం ప్రయత్నించండి — మరోమాట. సన్నబడ్డానికి బాగా కృషి చెయ్యాలి మీరు. ఈమధ్యవచ్చిన చిత్రాల్లో చూడలేక బాధపడ్డాం. ఏవిధంగా చూసినా మీలాటితార లేదు. మీబోటి నటి లేదు. మీలాటి విగ్రహమూ మరిరాదు— పొగడుతున్నాననుకోకండి. తిట్టుకుంటున్నాం మీరు బొత్తిగా మరుగుపడిపోతున్నందుకు—

— మిస్టర్ ఎక్స్.

రాజుబాబుగార్కి,

మహాలింగపురం, మద్రాసు-34.

మహానుభావా! వచ్చినంతకాలం పట్టలేదు - అప్పుడే స్టీరియోటైప్డు అయిపోతున్నధోరణి కన్పిస్తోంది. ఎందులో చూసినా అదేనవ్వు - అదే నటన! మార్చుకోవాలి పద్ధతి. ఏదో వేషం వేసెయ్యడం కాదు - ప్రయోజనం వుండాలి పాత్రలో. అలాటి పాత్రలువస్తేనే ఒప్పుకోవాలి. అంతేతప్పఒకచిత్రంలో ఒకవెకిలివేషమూ మరోచిత్రంలో కాస్త పెద్ద వేషమూ వేసెయ్యగానే సరికాదు. పూర్వం రేలంగి చిత్రాల్లో ఆయన పాత్రలకు ఒక ప్రత్యేకతా - ఆ పాత్రలకు కథలో ఒక ప్రాముఖ్యతా వుండేవి. అదే ఆయన్ను అంతవాడుగా నిలబెట్టింది. ఇటీవల వస్తున్న చిత్రాల్లో అదేం కామెడియో అర్థంకావడం లేదు - కేవలం అక్కడక్కడ అనవసరంగా కథకు అడ్డుపడ్డం తప్పితే! దయచేసి మరోలా అనుకోక ప్రయోజనం (కథతో) పూర్తిగా వుండేపాత్రలే ఒప్పుకోవాలి. అలాకానినాడు త్వరలోనే వెనకబడిపోవలసిన ప్రమాదం వస్తుంది.

—మిస్టర్ ఎక్స్. *



 అర్. ఎన్. 8223/57 రిజిస్టర్డ్ నెం. యం. 7567

ఆఖరు పేజీ

హీరోలందరూ హీరోలుకారు. విలన్ వేషాలు వేసే వాళ్ళందరూ విలన్స్‌కారు. తెరమీద పాత్రలకీ నిజజీవితంలో బుద్ధులకూ పోలికేవుండదు కొందరిలో.


తెరమీద దేవుడు వేషంవేస్తే దేవుడనీ పతివ్రతవేషంవేస్తే పతివ్రతఅనీ సెంటిమెంట్సూ గుడ్డినమ్మకాలూ పెంచుకుంటారు ప్రజలు. తెరమీద దేవుడు నిజజీవితంలో దెయ్యంకంటె హీనుడు కావచ్చు. తెరమీద పతివ్రత నిజ జీవితంలో పరమ తిరుగుబోతు కావచ్చు. అలాగే తెరమీద దుష్టుడు నిజ జీవితంలో పరమసజ్జనుడూ సంస్కారీ కావడం కూడా అనుభవాల్లో తెలుసుకోవచ్చు.

చెడ్డవాడు చేర్చకూడదు అనిపించుకున్న వాళ్ళల్లో కొందరెంతో మంచి మనస్సుకలవాళ్ళు కావడం - చాలా మంచి వాడనిపించుకుంటూనే కొందరు మంచి అనేదే లేకుండా బ్రతకడం యివన్నీకూడా నగ్నసత్యాలు. కనుకనే పైకి కనిపించే మనిషినికాదు తెలుసుకోవలసింది - లోపలున్న మనిషిని అర్థం చేసుకోవాలి అంటారు అనుభవజ్ఞులు. దాన్నే "మనిషిలో మనిషి" అన్నారు భావుకులు.

ఉన్నవాణ్ణి ఒదిలేసి - పెళ్ళి - గంపెడు బిడ్డలున్నవాణ్ణి చేసుకోవాలనుకోవడం నీకు మాత్రం నీతా?అనినన్నడగవచ్చు తెలిసిన వాళ్ళందరూ! అందుకు కారణం - నేనో అతడో చాలామందికి తెలుసు. దేవుడికి తెలుసు. దేవుడువేషాలు వేసేవాళ్ళుగదా అని దేవుడు ఒదిలిపెట్టడు. మంచిచెడ్డలకు జవాబు అతగాడికి యిద్దరం చెప్పుకోకతప్పదు. నాకునేను చెప్పుకునేదేమిటంటే "నాకూ కళ్ళు మూసుకునే పోయాయి" అని మాత్రమే!

ప్రేమలోపడ్డవాళ్ళకి నీతిని గురించీ ఆదర్శాన్ని గురించీ చర్చించే తీరిక వుండదు. "పెళ్ళి చేసుకోను" అని యెవరు వెనక్కి జారిపోయినా - అప్పుడే సస్తాయి యే చర్చలైనా! పరివర్తనలు కూడా అప్పుడే యేర్పడతాయి!

కృష్ణ విజయనిర్మల్ని చేసుకున్నాడు. అతడు జీవితంరో కూడా హీరో. మంచో చెడ్డో - మాటకు కట్టుబడ్డాడు. సాహసం చేశాడు. ప్రేమే దేవుడైతే - ఆ దేవుడికి న్యాయం చేశాడు. అలాగే ప్రేమకోసం యే త్యాగానికైనా సిద్ధపడింది విజయ



గోవిందా! నాగేశ్వర్రావు హీరోయిన్స్‌ను ఒదిలేశాడులా వుంది. ఎవరైనాసరే ఆడదైతేచాలు పట్టుకుంటున్నాడిప్పుడు. ఈమె యెవరో యెక్కడో యేసందర్భంలో తటస్థపడిందో చిత్రకల్పనావారి సాంఘికంలోతప్ప తేలదు.

మా పెళ్ళిసంగతి మద్రాసువరకేకాదు పులిదిండిదాకా వెళ్ళింది!

"మీ హీరో నిజమైన హీరో, నా హీరో హీరోకాడు ఒట్టిజీరో - నీళ్ళు కారిపోయాడు - అందుకే చేసేసుకున్నాను నేను కూడా నాపెళ్ళి మా ఆయనతోనే!"- ఏడుపొచ్చినంత పనయింది నాకు చెప్పడానికి!

ఇలా ఎంతోమంది అడుగుతున్నారు.

ఐ. సి. ఎస్. ఆఫీసరు. సినిమాల్లోకి వచ్చి — యిలా అనిపించుకున్నానుయీనాడు! అయినా బాధలేదు - దేవుడున్నాడు - మా ప్రిస్టేజీని కాపాడతాడు!

పెళ్ళి చేసుకుందుకు ప్రిస్టేజ్ అడ్డు వస్తుంది! ప్రేమించడానికీ దగ్గరకు లాక్కుందుకూ రాదు! ఆడదాన్ని నలుగురి మధ్యా విలాసవస్తువుగా ఎగరేసి ఆడుకుందుకు అడ్డంరాదు ప్రిస్టేజీ!

వెండితెర వెంకటేశ్వరుడి నిజ స్వరూపం

సినీతార కృష్ణకుమారి

మళ్ళీ మొదటికి వస్తే—

దేవుడు వేషాల్లోచూసి దేవుడుగా జనం కొల్చినట్లే - నేనూ కొల్చాను నమ్మి! నా అమాయకత్వమో నా దురాశో నాకు తెలియదు. "నిన్నే పెళ్ళాడుతా" నంటే నిజమే అనుకున్నాను. "మా ఆవిడ ఒప్పుకుందం"టే చిరునవ్వులు చిలికించాను. పిక్చర్లు ఒదిలెయ్యి - ఫీల్డు ఒదిలెయ్యి అని సలహాలిస్తే కళ్ళుమూసుకుపోయి సరే అన్నాను, వచ్చిన వాళ్ళందర్నీ త్రిప్పికొట్టాను, ఇంతకాలంగా నన్నంటిపెట్టుకునివున్న మావారికి దండంపెట్టి వీడ్కోలు యిచ్చాను! అర్ధరాత్రి రాముడు సీతను పిల్చినట్టు నాపేరుమార్చేసి "సీతా" అంటే పొంగిపోయేదాన్ని. తెల్లారకుండా "చిలకమ్మా" అంటూ గారంగా ఫోన్ చేస్తే పరవశించిపోయాను, అందాల బొమ్మలు పంపిస్తే అందుకున్నాను. తనూ నేనూవున్న ప్రణయదృశ్యంమీద సంతకం చేసి "ఆశీస్సుల"తో అందిస్తే అంతులేని ఆనందం పొందాను. ప్రేమకు మారుపేరు అనుకున్నాను. హీరో అనుకున్నాను, ధీరోదాత్తుడు అని భ్రమించాను.

నిర్మల. ఎంత ముచ్చటేస్తుంది వాళ్ళని చూస్తే!

ఏరోడ్రమ్‌లో విజయనిర్మల కనిపించింది కృష్ణతో—

"కంగ్రాట్యులేషన్స్ - పెళ్ళి అయిపోయిందటగా!" అన్నాను.

"అయిపోయింది. అందరూ భయపెడుతున్నారు నాశనం అయిపోతామని. అయినా సాహసం చేసేశాం" అన్నారు నవ్వుతూ.

కృష్ణతో అన్నాను—

"నువ్వు హీరోవి. హీరో అనిపించుకున్నావు—" అని.

విజయనిర్మల అడిగింది—"మీపెళ్ళి యెప్పుడు?" అని.

నవ్వొచ్చింది నాకు. సిగ్గేసింది కూడా —నా హీరోని తల్చుకుంటే!

"నాపెళ్ళిసంగతి నీకెవరు చెప్పారు?" అన్నాను.

"దాగుతుందా?—పెద్దహీరోని చేసుకుంటున్నావటగా. పులిదిండిలో విన్నాను—" అనేసింది.

ఏం చెప్పాలి? ఎంతకాలం చెప్పాలి? నా హీరోహీరోకాడు - వంచకుడు - అని ఎన్నాళ్ళు చెప్పాలి?—ఆ ఓపిక నాకు లేదింక. అందుకే నన్ను ప్రేమించిన ఆయన్నే చేసేసుకున్నాను ఆ ముహూర్తానికే! మళ్ళీపెళ్ళి థాట్స్ రాకుండా వుండడానికీ గతం మరచిపోవడానికీ!

ఆఖరుసారిగా తేల్చుకుందామని వెళ్ళాను. వెళ్ళద్దన్నారు మావాళ్ళు! ఎందుకు మోసం చేశావు? ఎందుకు పిక్చర్లు మానిపించావు? ఇదేనా నీహీరోయిజం? అని అడుగుదామనుకున్నాను.

కాని ఆడదాన్ని—

నేనేమీ అనకుండా అతడే అనేశాడు-"మంచివరుణ్ణి చూసుకుని పెళ్ళిచేసుకో" అని!

—"నిన్ను చేసుకుంటే మా ప్రిస్టేజీ ఏమైపోవాలి?"—యిదో ప్రశ్న నాకు! ఆయనకు ప్రిస్టేజీ వుందట! నాకు లేదట!

తక్కిన విషయాలకూ రొమేన్స్‌కూ అడ్డురాలేదు ప్రిస్టేజీ! పెళ్ళికే అడ్డొచ్చిందట!!

మాది గొప్పవంశం - మా నాన్నగారు

హీరోల్లో యిదో వెరైటీ - కృష్ణదో వెరైటీ.

ఇంతజరిగాక - ఎన్ని చిత్రాలో వదులుకున్నాక - రిటైర్‌కావడమా? — మానడమా? అన్నది ప్రశ్న!

నేడు నేను పెళ్ళైనదాన్ని. రిటైర్ అయి యింట్లో కూర్చోవచ్చు. కూర్చోవాలనేవుంది కూడా.

కాని - ఎవరో నాకు అన్యాయంచేస్తే నాకు నేనుకూడా ఎందుకు చేసుకోవాలి? నిర్మాతలు నన్ను ఒద్దన్నారా! — నేనే ఒద్దన్నాను అతగాణ్ణి నమ్మి బుద్ధి తక్కువగా!

చేస్తాను. తప్పకుండా పనిచేస్తాను మరికొంతకాలం సినిమాల్లో. నన్నింతదాన్ని చేసిన పరిశ్రమకు నేనెందుకు దూరంకావాలి!

మొదటికివస్తే - మంచివాళ్ళల్లో పరమధూర్తులు వుంటారు. పరమధూర్తులుగా చిత్రించబడేవాళ్ళలో మంచివాళ్లుంటారు. అవి అనుభవాల్లో తెలుస్తూవుంటాయి. *

ఎడిటర్ అండ్ పబ్లిషర్ కె. కామేశ్వర శర్మ, 13, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17. ప్రింటర్ బి. వి. నరసింహారావు, (కృష్ణచిత్ర ప్రింటర్స్)
7, నాగేశ్వర్రావు రోడ్, మదరాసు-17.